

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## నిజామాబాద్ కామారెడ్డి

సోమవారం 11 ఆగస్టు 2025 4 పేజీలు




# బిల్లుల కోసం ఎదురుచూపు...!





- అమ్మ ఆదర్శ పాఠశాలల పేరిట పనులు
- గ్రామసమాఖ్యల ద్వారా మౌళిక వసతుల కల్పన......
- సంవత్సరమైనా అందని బిల్లులు
- పరేషాన్‌లో వీవోలు
- బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు.....

ఇది విద్యాశాఖ దుస్థితి....?



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

విద్యలో నాణ్యత తీసుకువస్తాం.. గ్రామస్థాయి నుంచి పాఠశాలల నిర్వాహణను మెరుగుపరుస్తామని ప్రభుత్వం చెప్పింది. ఆ దిశగా చర్యలు తీసుకొని కార్పోరేట్ కు ధీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతామని పేర్కొంది. అందులో భాగంగా ముందుగా గ్రామాల్లోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కోసం చర్యలు తీసుకుంటామని చెప్పి మౌళిక వసతులు అయిన తాగునీరు, పాఠశాలలో బాత్ రూంలు విద్యుత్ సరఫరాను మెరుగు పరచడంతో పాటు మరమ్మత్తులు చేపట్టాలని నిర్ణయం తీసుకొని ఆ బాద్యతను ప్రభుత్వం గ్రామ సమాఖ్యలకు అప్పగించింది. అమ్మ ఆదర్శ పాఠశాల పేరిట ఏర్పాటు చేసింది. దీంతో ఏ గ్రామంలో ఆ గ్రామంలోని మహిళ సమాఖ్య ద్వారా పనులు పూర్తి చేయించారు. కాగా జిల్లా వ్యాప్తంగా మొత్తం 973 పాఠశాలల్లో ఈ పనులు జరిగాయి. దీనికి గాను ప్రభుత్వం సుమారు 22 కోట్లు కేటాయించారు.

2లో

## పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణం కోసం పూర్తి సహకారం అందిస్తా

### - ఎమ్మెల్యే మదన్ మోహన్

**సూర్య,లింగంపేట్**

పెద్దమ్మతల్లి ఆలయ నిర్మాణానికి పూర్తి సహకారం అందిస్తానని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావు అన్నారు.ఆయన ఆదివారం లింగంపేట్ మండలంలోని సజ్జన్నపల్లి గ్రామంలో ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి ముఖ్యఅతిథిగా విచ్చే ముదిరాజ్ జిల్లా అధ్యక్షుడు బట్టు విట్టల్ ముదిరాజ్ తో కలిసి భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం నుండి పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని అన్నారు.పెద్దమ్మ తల్లి ఆశీస్సులు ఉంటే ఆలయ నిర్మాణంతోపాటు రోడ్డు నిర్మాణం, విద్యుత్, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేస్తానని పేర్కొన్నారు. లింగంపేట్ నుండి సజ్జన్నపల్లి ఎక్కపల్లి మీదుగా ఎల్లారెడ్డికి బస్సు సౌకర్యం కల్పిస్తానని గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు.భక్తుల కోసం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు (మిగతా 2లో)



## 13న ఇందిరమ్మ ఇళ్ల "మార్కింగ్ మహా మేళా"

### - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**



ఈ నెల 13వ తేదీన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల "మార్కింగ్ మహా మేళా" నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా పెద్దఎత్తున ఇందిరమ్మ ఇళ్ళ మార్కింగ్ చేపట్టడం జరుగుతుందని అన్నారు. ప్రొసీడింగ్స్ పూర్తి అయి మార్కింగ్ చేసుకోలేకపోయిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు 13వ తేదీన మార్కింగ్ పూర్తి చేసి, ఇళ్ల నిర్మాణం ప్రారంభించేలా ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 17,301మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, వాటిలో ఇప్పటికే 9486 ఇండ్లు గ్రౌండింగ్ జరిగాయని కలెక్టర్ వివరించారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరీ పొందిన లబ్ధిదారులు మార్కింగ్ మహా మేళాను పురస్కరించుకుని ఈ నెల 13వ తేదీన మార్కింగ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.




# బిల్లుల కోసం ఎదురుచూపు...!

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి,**

– అమ్మ ఆదర్శ పాఠశాలల పేరిట పనులు కామారెడ్డి జిల్లాలోని 973 పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ఆయా పనులు కొనసాగాయి. దీనికి గాను డీఎంఎఫ్ సి ద్వారా నిధులు మంజూరు చేశారు. కాగా గ్రామ సమాఖ్యలకు బాధ్యత అప్పగించడంతో ఆయా గ్రామాల్లోని పాఠశాలల్లో పనులు పూర్తి చేశారు. బాత్ రూంలు, తాగునీరు, విద్యుత్ సరఫరా, చిన్న చిన్న మరమ్మత్తులు చేపట్టారు. కాగా 344 పాఠశాలలకు సంబంధించి పూర్తి స్థాయిలో బిల్లులు చెల్లించారు. అయినప్పటికీ మిగతా 629 పాఠశాలలకు సంబందించిన బిల్లులు సుమారు 9 కోట్ల 96 లక్షలు ఇంకా పెండిగ్ లోనే ప్రభుత్వం ఉంచింది. దాదాపు పనులు పూర్తి చేసి ఏడాది గడిచిపోతున్న పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**- ఏడాది దాటినా అందని బిల్లులు**



ప్రభుత్వం అప్పజెప్పిన పనులు పూర్తి చేసి ఏడాది గడుస్తున్నా ఇప్పటికీ తమకు డబ్బులు చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో అప్పులు తెచ్చి పనులు పూర్తి చేసిన తమకు తిప్పలు తప్పడం లేదని వాపోతున్నారు. ప్రభుత్వం తమతో పనులు పూర్తి చేయించి నిర్లక్ష్యం చేయడం సరైంది కాదని పేర్కొంటున్నారు. మహిళ సమాఖ్యలో వడ్డీకి బ్యాంకుల్లో రుణాలు తెచ్చి ప్రభుత్వం పై నమ్మకంతో చేస్తే తమను తీవ్రమైన తిప్పల పాలు చేస్తుందని తెలిపారు. కోట్లలో బిల్లులు బకాయి ఉండడంతో తాము బ్యాంకుల్లో చెల్లించలేని స్థితిలో ఉన్నామన్నారు. లక్షల్లో ఖర్చు చేసి ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతులు కల్పిస్తే తమను నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

**- సతమతం అవుతున్న వీవోలు**

గ్రామ సమాఖ్య వీవోలు బిల్లులు రాకపోవడంతో సతమతం అవుతున్నారు. అనవసరంగా లక్షల్లో ఖర్చు చేసి ప్రభుత్వానికి అండగా నిలిస్తే తమను పూర్తిగా మానసిక ఆందోళనకు గురి చేస్తుందని వాపోతున్నారు. ఇప్పటికైనా వీవోలకు చెల్లించాల్సిన పూర్తి బకాయిలు చెల్లించాలని కోరుతున్నారు. ఓ వైపు ప్రభుత్వం మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెబుతుందని మరోవైపు ఇలా ప్రభుత్వ పనులకు ముందుకొచ్చిన మహిళలకు రావాల్సిన బకాయిలపై అశ్రద్ధ మంచిది కాదని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే ఆ బిల్లులు చెల్లించి ఆవేదనలో ఉన్న వీవోలకు అండగా ఉండాల్సిన అవసరం ఉంది.

# తీజ్ ఉత్సవాలు గిరిజన సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయి

## - ఎమ్మెల్యే మదన్ మోహన్

**సూర్య ఎల్లారెడ్డి**

తీజ్ ఉత్సవాలు గిరిజన సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని ,ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డిలో నిర్వహించిన తీజ్ ఉత్సవాలలో ఎమ్మెల్యే మదన్మోహన్ పాల్గొన్నారు. గిరిజన నాయకులు ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్మోహన్ రావు మాట్లాడుతూ తీజ్ పండుగలో గిరిజనులంతా ఏకతాటిపైకి వచ్చి ఉత్సవాలు నిర్వహించుకోవడం అభినందనీయమని పేర్కొన్నారు. గిరిజనుల సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా తీజ్ పండుగను నిర్వహించుకోవడం అభినందనీయమని కొనియాడారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కురుమ సాయిబాబా, మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుమల సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి సామెల్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, సుఖేందర్ రెడ్డి, సంతోష్



నాయక్, గోపికృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి ఆలయ నిర్మాణం కోసం పూర్తి సహకారం అందిస్తా ఎమ్మెల్యే

(మొదటి పేజి తరువాయి)

స్వయంగా అన్నం వడ్డించారు.ముదిరాజ్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బట్టు విట్టల్ ముదిరాజ్ మాట్లాడుతూ ముదిరాజుల సంస్కృతి సాంప్రదాయాలను గ్రామ గ్రామాన విస్తరించేల ఎమ్మెల్యే సహకారం ఉండాలన్నారు.పెద్దమ్మ ఆలయ నిర్మాణానికి కోటి రూపాయలు నిధులు మంజూరు చేయాలని ఆయన ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ముదిరాజులకు ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలని కోరారు.ఎమ్మెల్యే మదన్మోహన్రావుకు ముదిరాజ్ కులస్తులు పూలదండలు శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సజ్జన్పల్లి పెద్దమ్మ ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు ముదిరాజ్ కులస్తులు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారగౌడ్, తెలంగాణ ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు దాసరి సాయికుమార్ ముదిరాజ్ నాయకులు దూరిశెట్టి అశోక్ ముదిరాజ్,బాలయ్య ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ వంజరి ఎల్లమయ్య, ప్రసాద్ గౌడ్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్ నాయకులు ఆయా ఆయా గ్రామాల ముదిరాజ్ సంఘం సభ్యులు,కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులకు గ్రామస్తులు మహిళలు సదురు పాల్గొన్నారు.

# జిల్లా పిఎసిఎస్ ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా సంగమేశ్వర్ గౌడ్

**సూర్య నిజాంసాగర్**



కామారెడ్డి జిల్లా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం యూనియన్ ప్రధాన కార్యదర్శిగా సంగమేశ్వర గౌడ్ ఎన్నికయ్యారు. ఆదివారం కామారెడ్డి జిల్లా ప్రాథమిక సహకార వ్యవసాయ సంఘం యూనియన్ ఎన్నికలను నిర్వహించారు. ఈ. ఎన్నికల్లో కామారెడ్డి జిల్లా పిఎసిఎస్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉద్యోగుల యూనియన్ నూతన జిల్లా కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగిందన్నారు. అచ్చంపేట సొసైటీ కార్యదర్శి సంగమేశ్వర గౌడ్ కామారెడ్డి జిల్లా ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనట్లు ఆయన తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా అంతంపల్లి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సంఘగొని సంగమేశ్వర గౌడ్, మందాడి సంతోష్ రెడ్డి అసోసియేట్ ప్రెసిడెంట్, కార్యవర్గ సభ్యులుగా సాయి ప్రకాష్, భాస్కర్, ఎరిగె వీరేశం శ్రవణ్ కుమార్, లలిత, లక్ష్మణ్, పిట్లం క్లస్టర్ ఉద్యోగులను ఎన్నుకోవడం జరిగిందన్నారు.

# ఉత్సాహంగా ప్రారంభమైన జర్నలిస్టుల క్రీడా పోటీలు

## - తొలి రోజు హొరా హొరీ గా క్రికెట్ మ్యాచ్

## - క్రీడా స్ఫూర్తి చాటిన జర్నలిస్టులు

**సూర్య ఇందూర్:**

స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న క్రీడా పోటీ లు ఉత్సాహంగా ప్రారంభమయ్యాయి. జర్నలిస్టుల క్రికెట్ మ్యాచ్ విజేతగా సాక్షి రాజు టీం, రన్నర్ గా నిలిచిన కట్ట.సతీష్ జట్టు జర్నలిస్టుల మానసిక ఉల్లాసానికి క్రీడలు ముఖ్యమని ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అంతడుపుల రామకృష్ణ, బైర శేఖర్ అన్నారు. ఈ మేరకు ఆదివారం నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జర్నలిస్టులకు క్రీడల్లో భాగంగా మొదటి రోజు క్రికెట్ మ్యాచ్ నిర్వహించారు. క్రికెట్లో కట్ట సతీష్ జట్టు, సాక్షి రాజ్ కుమార్ జట్టు పోటీ పడగా టాస్ గెలిచిన కట్ట సతీష్ తొలుత బ్యాటింగ్ చేసింది. నిర్ణీత 12 ఓవర్లలో 89 పరుగులు చేసి మూడు వికెట్లను కోల్పోయింది. అనంతరం బ్యాటింగ్ చేసిన సాక్షి రాజు టీం 8 ఓవర్లలో 90 పరుగుల లక్ష్యాన్ని చేదించి విజయం సాధించారు. సాక్షి రాజు జట్టు 1 వికెట్ కోల్పోగా ఓపెనర్ గా బ్యాటింగ్ చేసిన 10 టీవీ కృష్ణ 53 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అంతడుగపుల రామకృష్ణ, బైర శేఖర్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం జనవరి 26, ఆగస్టు 15, జర్నలిస్టులకు నిర్వహించే క్రీడల్లో భాగంగా ఈ సంవత్సరం కూడా యధావిధిగా నిర్వహించామని తెలిపారు. నిర్విరామంగా ప్రతిరోజు వార్తలలో జర్నలిస్టు నిమగ్నమై ఒత్తిడికి గురవుతున్న జర్నలిస్టులకు ఈ పోటీ లు ఉపశమనం కలిగిస్తాయని అన్నారు క్రికెట్ పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా జర్నలిస్టుల క్రీడాల కోసం పోలీసు మైదానం కేటాయించిన పోలీస్ కమిషనర్ సాయి చైతన్యకు, ఏ ఆర్ హెడ్ క్వార్టర్ పోలీసులకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. క్రీడాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే క్రికెట్ మ్యాచ్ ను ఆర్గనైజింగ్ చేసిన కట్ట సతీష్, షేక్ హైమద్లకు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్ లకు కాంగ్రెస్ బీజేపీలు వ్యతిరేకం

## - దేశం లో 43 ఏండ్ల పాటు బీసీ లకు రిజర్వేషన్ లు అమలు కాకుండా అడ్డుకున్న కాంగ్రెస్ బీజేపీ లు

## - బీఎస్పీ ద్వారానే బహుజనులకు రాజ్యాధికారం సాధ్యం

## - బీఎస్పీ సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం

**సూర్య ఇందూర్**

దేశం లో రాష్ట్రములో బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ బీజేపీ లు వ్యతిరేకం అని,43 ఏండ్లపాటు దేశం లో బీసీలకు రిజర్వేషన్ లు అమలు కాకుండా కాంగ్రెస్ బీజేపీ లు కుట్ర చేశాయని బీఎస్పీ సెంట్రల్ స్టేట్ కో ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. ఈ రోజు నిజామాబాదు జిల్లా కేంద్రం లో ని పార్టీ కార్యాలయం లో ఏర్పాట్లు చేసిన విలేకరుల సమావేశం లో అయన మాట్లాడరు. బీఎస్పీ ద్వారా మాత్రమే బహుజనులకు రాజ్యాధికారం సాధ్యమని బీఎస్పీ సెంట్రల్ స్టేట్ కో ఆర్డినేటర్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. ఈ రోజు నిజామాబాద్ జిల్లా కేంద్రం లో జిల్లా స్థాయి సమీక్షా సమావేశం కి ముఖ్య అతిథి గా హాజరైనారు. నాయకులు ఆయనకు ఘన స్వాగతం పలికి నారు. మహాపురుషుల చిత్ర పటాలకు పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అసెంబ్లీ ల వారీగా రివ్యూ చేశారు. ప్రతి అసెంబ్లీ నుండి హాజరైన వారు వారి వారి రిపోర్ట్ ఇచ్చారు. అనంతరం అయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ పోరాటం వల్ల బహుజనులకు హక్కులు లభించాయి అన్నారు. రాష్ట్రము లో బీసీ కుల గణన చేసి 56% బీసీ ల జనాభా అని చెప్పి 42% రిజర్వేషన్ లు ప్రకటించిన ముఖ్యమంత్రి కి బీసీ రిజర్వేషన్ ల పట్ల చిత్త శుద్ధి లేదన్నారు . నాడు బీఎస్పీ పోరాటం పోరాటం వలన మండల్ కమిషన్ అమలు అయిందని అన్నారు. మండల్ కమిషన్ ని అడ్డుకోవడానికి బీజేపీ ఏబీవీపీ విద్యార్థులకు నిప్పు పెట్టి బీసీ రిజర్వేషన్




వ్యతిరేక ఆందోళన చేసిందని గుర్తు చేశారు. బీజేపీ రాజ్యాంగ రద్దు కోసం కుట్ర చేస్తుందని అన్నారు. రాజ్యాంగ రక్షణ కోసం బహుజనులకు రాజ్యాధికారం కోసం ప్రజలు అందరూ బెహన్ జీ మాయావతి గారి నాయకత్వం లో పని చేయాలని అన్నారు. బీసీ లకు చట్ట సభల్లో రిజర్వేషన్ లు కల్పించాలని, దేశ వ్యాప్తంగా కుల గణన చేయాలని, బీసీ లకు స్థానిక సంస్థల్లో జనాభా దమాషా న రిజర్వేషన్ లు కల్పించాలని అయన డిమాండ్ చేశారు. బీఎస్పీ ని గ్రామ స్థాయి లో బలోపేతం చేసి, కమిటీ లలో యువకులకు బీసీ లకు బీఎస్పీ వల్లనే రాజ్యాంగం రక్షించబడుతుందని అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ మాట్లాడుతూ బహుజనులు రాజ్యాధికారం సాధించక పోతే శాశ్వత బానిసలుగా మారిపోతారని అన్నారు. పార్టీ ని బూత్ కమిటీ ల వరకు నిర్మించాలని అన్నారు. ఈ సమావేశం లో రాష్ట్ర కార్యదర్శి గైని గంగాధర్ , రాష్ట్ర కార్యవర్గసభ్యులునీరడి ఈశ్వర్ జిల్లా అధ్యక్షులు సింగిడి పాండు అసెంబ్లీ ఇంచార్జిలు నీరడి రవి, యన్. శంకర్, యన్.లక్ష్మాన్, అసెంబ్లీ నాయకులు సెక్టార్ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

# బహుళ జాతి కంపెనీలు భారత్ ను వీడాలి 13 న క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో పోరాడుదాం

## - ఎస్కేయం జిల్లా కన్వీనర్ వేల్పూర్ భూమయ్య పిలుపు

**సూర్య ఇందూర్**

భారతదేశ ఆర్థిక వనరులను దోపిడీ చేస్తూ వ్యవసాయ రంగాన్ని పట్టి పీడిస్తున్న బహుళ జాతి సంస్థలు, mnc లు భారతదేశాన్ని వీడాలని సంయుక్త కిసాన్ మోర్చా (skm) దేశవ్యాప్తంగా ఈనెల 13న నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని ఇచ్చిన పిలుపుమేరకు రైతులు ప్రజలు ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలోపాల్గొనాలని, ఎస్ కే యం జిల్లా కన్వీనర్ వేల్పూర్ భూమయ్య పిలుపు నిచ్చారు. 10/08/2025న మోపాల్ మండల కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో భూమయ్య మాట్లాడుతూ...భారతదేశంలోని 20వేల విదేశీ బహుళ జాతి కంపెనీలు కార్పొరేట్ సంస్థల వ్యాపార ఉత్పత్తుల పెట్టుబడుల వ్యాపారాల మూలంగా భారతదేశంలోని అన్ని వర్గాల ప్రజలు సన్న చిన్న కారు పరిశ్రమలు స్వదేశీ సంస్థలు



పూర్తిగా దెబ్బతిని నష్టపోయినారని ముఖ్యంగా వ్యవసాయ రంగాన్ని నమ్ముకొని జీవిస్తున్న 100 కోట్ల మంది ప్రజలపై రైతాంగం పై ఈ ప్రభావం పడి వ్యవసాయ రంగం అన్ని విధాలుగా దెబ్బతిని నష్టాల్లో కోరికపోయిందని ప్రధాని మోడీ బౌల జాతి సంస్థలకు కంపెనీలకు అనుమతులిస్తూ దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ పరిశ్రమలన్నిటిని ప్రైవేటీకరణ చేసి కార్మికుల లోకాన్ని భిక్షమెత్తుకునే విధంగా చేసినారని అమెరికా భారత ఆర్థిక వ్యవస్థపై విధించిన 50 శాతం ఆర్థిక సుంకంఆర్థిక ఆంక్షలు ఎత్తివేయాలని ఎంఎన్సీలు కార్పొరేట్ శక్తులు వ్యవసాయ రంగాన్ని విడిచి వెళ్లాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. అలాగే విదేశీ భౌల జాతి సంస్థలు భారతదేశ నుండి వైదొలిగేంతవరకు క్విట్ ఇండియా స్ఫూర్తితో ఎస్ కే యం ఆధ్వర్యంలో ఈనెల దేశవ్యాప్త 13న జరిగే ఆందోళనలు నిరసనలో భాగంగా బౌల జాతి సంస్థలు క్విట్ ఇండియా నినాదంతో అధిక సంఖ్యలో అన్ని వర్గాల ప్రజలు రైతులు కార్మికులు విద్యార్థి మేధావులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఆగు చిన్నయ్య, బండమీద నరసయ్య, రైతు నాయకులు జల్లాపురం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పిఎసిఎస్ ఉద్యోగుల నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య కామారెడ్డి**




కామారెడ్డి జిల్లా పిఎసిఎస్ ఉద్యోగుల యూనియన్ ఎన్నికలు ఆదివారం నాడు స్థానిక బృందావన్ కళ్యాణ మండపంలో జరిగాయి ఎన్నికలకు జిల్లాలోని అన్ని పిఎసిఎస్ సభ్యులు హాజరై అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా పిఎసిఎస్ నూతన అధ్యక్షుడుగా అంతంపల్లి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా అచ్చంపేట సంగమేశ్వర్ గౌడ్ కోశాధికారిగా పెద్ద మల్ల రెడ్డి మోహన్ గౌడ్ అసోసియేట్ ప్రెసిడెంట్గా చిల్లరికి సంతోష్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా ముధోలి కృష్ణారెడ్డి నూతనంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా అధ్యక్షులు గా ఎన్నికైన అంతంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా సొసైటీ సభ్యులకు సంస్థలో పనిచేసే ఉద్యోగస్తులకు ఇలాంటి ఇబ్బందులు ఉన్న తాను ముందుండి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు అంతేకాకుండా కమిటీ సభ్యులు ప్రభుత్వంతో చర్చలు జరిపి సొసైటీ సభ్యుల సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని సొసైటీ సంఘ సభ్యులు హాజరయ్యారు అనంతరం సభ్యులకు భోజనాలను ఏర్పాటు చేశారు.

# రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి

## -వ్యవసాయ విస్తీర్ణఅధికారి రాకేష్

**సూర్యలింగంపేట్**



రైతు బీమాకు దరఖాస్తులు చేసుకోవాలని పోల్కంపేట్ క్లస్టర్ వ్యవసాయ విస్తీర్ణ అధికారి రాకేష్ రైతులకు సూచించారు. ఆయన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025 జూన్ మాసంలో కొత్తగా పాస్ పుస్తకాలు పొందిన రైతులు ఇప్పటివరకు రైతు బీమా కొరకు దరఖాస్తు చేయని రైతులు ఆగస్టు 13 వరకు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అంతేకాకుండా ఇంతకుముందు రైతు బీమా దరఖాస్తు చేసుకున్న రైతులు నామిని మార్పు కొరకు కూడా ఆగస్టు 12 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. రైతు బీమా కు కావలసిన ధ్రువపత్రాలు 1 దరఖాస్తు ఫారం, 2 రైతు పట్టా పాస్ పుస్తకం జిరాక్స్, 3 రైతు ఆధార్ కార్డు జిరాక్స్, 4 నామిని ఆధార్ కార్డు జిరాక్స్ లు రైతు బీమా పత్రానికి జతసేసి తమరికి అందజేయాలి అన్నారు. ఆధార్ కార్డులో 18 నుండి 59 సంవత్సరాల వయసున్న రైతులు మాత్రమే రైతు బీమాకు అర్హులని పేర్కొన్నారు. రైతు బీమా కు దరఖాస్తులు చేసుకునే వ్యక్తులు తప్పనిసరిగా వారే వచ్చి నమోదు చేసుకోవాలన్నారు.

# అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన బిజెపి నేతలు

**సూర్య బోధన్**



నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ మంజూరు చేసిన ఎంపీ ల్యాడ్స్ నిధులతో ఆదివారం బోధన్ మండలంలోని మినార్పల్లి లోని సేవాలాల్ గుడి ప్రహరీ గోడకు 3లక్షల రూపాయలు, అమ్దాపూర్ గ్రామంలో ఓపెన్ జిమ్ కొరకు నాలుగు లక్షల రూపాయలు, రాంపూర్ గ్రామంలో మహిళా భవనం కొరకు 3లక్షల రూపాయలతో వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. బీజేపీ సీనియర్ నాయకులు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి, వారి వెంట బీజేపీ బోధన్ మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్, సాలూర మండల అధ్యక్షులు గంగాధర్, మాజీ అధ్యక్షులు మనోహర్, మాజీ ఎంపీటీసీ లక్ష్మి రాజన్న, బీజేపీ యువ నాయకులు ముద్ద సంగ్రామ్ పటేల్, సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, గంగా కిషన్, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# విద్యార్థి అదృశ్యం - కేసు నమోదు

**సూర్య మోపాల్**

మోపాల్ మండలంలోని నర్సింగ్ పల్లి గ్రామానికి చెందిన సాయి తేజ (18) అనే యువకుడు రెండు నెలలుగా కనిపించడం లేదని తల్లి సావిత్రి ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఎచ్ వో సుస్మిత తెలిపారు. సదరు యువకుడు నగరం లోని ఓ ప్రయివేట్ కళాశాలలో చదువుతూ అక్కడే వసతి గృహంలో ఉండేవాడని, రెండు నెలలుగా కళాశాలకు రాలేదని తెలియడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారని ఎస్ఎచ్ వో పేర్కొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య ఇందూర్:**



జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల చంద్రశేఖర్ కాలనీ చదువుకున్న 2007 - 08 సంవత్సరం పదవ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులు సమక్షంలో ఉపాధ్యాయుల మధ్య ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 2007 - 08 సంవత్సరం 10వ తరగతి విద్యార్థులు అందరూ ఒకచోట చేరి వారికి విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులకు ఘన స్వాగతం పలికి, సన్మానించారు. అంతేకాకుండా విద్యార్థులు విద్యను అభ్యసించి సమయంలో చేసిన చిలిపి పనులను, అల్లరి పనులను గుర్తుచేసుకొని ఆనందం వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఉపాధ్యాయులు బోధించిన మంచి అంశాలను అనుభవాలను గుర్తు చేసుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయుల కు శాలువాలు కప్పి మెమేంటోలు అందించి సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థుల సమ్మేళనం లో ఆటలు, పాటలు, సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించుకుని ఆనందాలను పంచుకున్నారు. అంతేకాకుండా ఆత్మీయ సమ్మేళనంలో గుర్తుగా ఉపాధ్యాయుల చేత పూర్వ విద్యార్థులకు మేము తోనే బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మణ్ ఉపాధ్యాయులు పండరి, సుజాత , రజిని , మీనా , జ్యోతి , ఆనంద్ రావు , లింబాద్రి , ప్రకాష్, పూర్వ విద్యార్తులు పాల్గొన్నారు.

# నిండుకుండలా కామారెడ్డి పెద్ద చెరువు పర్యాటకుల తాకిడి

**సూర్య కామారెడ్డి**



గత రెండు రోజుల నుంచి కురు స్తున్న భారీ వర్షాల కారణంగా కామారెడ్డి పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో అన్ని కాలువలు కామారెడ్డి చెరువు వైపు పరుగులు తీశాయి దీంతో కామారెడ్డి పట్టణంలో ఏకైక మంచినీటి చెరువు పూర్తిస్థాయిలో నిండిపోయింది చెరువును చూడడానికి పట్టణంలోని ప్రజలు బారులు తీరారు. కామారెడ్డి పట్టణ పెద్ద చెరువు నిండడంతో రాబోయే వేసవి కాలంలో ఎటువంటి నీటి ఎద్దడి ఉండదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కామారెడ్డి మున్సిపల్ అధికారులు ఎప్పటికప్పుడు చెరువును పర్యవేక్షిస్తున్నారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా మున్సిపల్ సిబ్బంది తోపాటు గజ ఈతగాళ్లును మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేశారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ రాజేందర్రెడ్డి ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నారు దీంతో పట్టణ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# డబుల్ బెడ్ రూమ్ ల పంపిణీలో రాజకీయ కుట్ర

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో రెండు ప్రధాన రాజకీయ పార్టీలు కుట్ర పన్ని అర్హులైన వారిని విస్మరించారని, వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి కొత్త నర్సింలు ఆరోపించారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో రెండు ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు కుట్ర పన్నుతున్నారని, వీరి ఒత్తిళ్లకు అధికారులు లొంగిపోయి అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అందకుండా జరుగుతుందన్నారు. మండల కేంద్రంలో పేద ప్రజలు 2007 నుండి ఎర్రజెండా ఆధ్వర్యంలో ఇండ్ల స్థలాలు ఇవ్వాలని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు కొనసాగించారని, అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం కొందరికి ఇచ్చినప్పటికీ కొన్ని గ్రామాలకు ఇండ్ల పట్టాలు ఇవ్వలేదన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించినప్పటికీ ఇవ్వకుండా ఆపిన ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన అర్హులను గుర్తించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేయడంలో విఫలమయ్యారన్నారు అర్హులకు డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వకపోతే వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కమ్యూనిస్టు పార్టీని కలుపుకొని ఆందోళన కార్యక్రమాలు చేపడతామని, అయినా స్పందించకుంటే సంఘం ఆధ్వర్యంలో అర్హులైన పేద ప్రజలందరికీ సమీకరించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను పంపిణీ చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రహిమ, హైమది, చంద్రకళ, లక్ష్మి భూమేష్, హరి తదితరులు పాల్గొన్నారు

## వెంకటాపూర్ నుండి అంక్సాపూర్ సంత మల్లన్న స్వామికి నైవేద్యాలు

**సూర్య వేల్పూర్**



వేల్పూర్ మండలం వెంకటాపూర్ గ్రామం నుండి శ్రావణ మాసాన్ని పురస్కరిం చుకొని గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అంక్సాపూర్ సంత మల్లన్న స్వామివారికి కాలినడకన మంగళ వాయిద్యాలతో వెళ్లి నైవేద్యాలను సమర్పించారు .శ్రావణ మాసం ఆరంభం వేల స్వామివారి దీక్షలను స్వీకరించి 15 రోజులపాటు ఉపవాస దీక్షను స్వీకరించి స్వామివారికి తమ భక్తిని చాటుకుంటారు. ప్రతి సంవత్సరం సంత మల్లన్న స్వామికి నైవేద్యాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తుందని అదే విధంగా ఈ ఏడు కూడా సంతమల్లన్న స్వామికి నైవేద్యాలు సమర్పించుకున్నామని గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు. స్వామివారికి ఊరేగింపుతో వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గడ్డం హనుమంతు, పోశెట్టి, యాదవ్ రాకేష్, సూరి, బొమ్మ భూమన్న ,కర్రెన్న, డిష్ మహేష్ యాదవ్ ,మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాళ్లు కొట్టి, రోళ్లు చేసిన – కడుపు నిండకపోయే

## - చాలి చాలని వృత్తి తో కాలం వెళ్లదీస్తున్నా రాతి మేస్త్రీలు -ఆధునీక కాలంలో పోటీపడలేక అవస్థలు

**సూర్య మోపాల్**

రోళ్లు అనేవి వంటిట్లో పప్పులు, మసాలాలు ధాన్యాలు నూరటానకి ఉపయోగించే రాతి పరికరాలు. వీటిని తయారు చేయటానికి గట్టి రాళ్లు అవసరం. ఈ రాళ్లు కొండ రాతి గుట్టలు నుంచి తవ్వి తెచ్చి, చీల్చి ఆకారంలోకి తెస్తారు. రోళ్లు అమ్మేవారిని శిల్పాకారులు, రాతి మేస్త్రీలు అనికూడా అంటారు. ఈ వృత్తి శతాబ్దాల క్రితం మొదలైంది. పూర్వకాలంలో వాటింట్లో విద్యుత్ మిక్సీలు లేని సమయంలో, రోళ్లు వంటింట్లో తప్పని సరి పరికరం. రాజులు, పెద్దమనసులు మాత్రమే కాక ప్రతి పల్లెటూరి ఇండ్లలో రోళ్లను వాడేది. ఈ వృత్తి వరసత్వంగా తరతరాలుగా కొనసాగుతుంది. చాలి చాలని వృత్తితో కాలం వెల్లదీస్తున్న రాతి మేస్త్రీలు. కొండలలో గట్టి, పగిలిపోని రాతిని ఎంచుకుంటారు. పెద్ద సుత్తులు, కర్రలతో ముక్కలుగా కోస్తారు. రాయి ముక్కను వర్క్ షాప్ తమ ఇంటి వద్దకు



తీసుకొచ్చి అమ్ముతారు. మొదట రాతి ముక్కను రోకలి, రోలు ఆకారం తీసుకొస్తారు. రాయి పై సున్నితంగా సమ్మి సవ్యంగా చేసుకుంటారు. రోకలి చక్రం సరిగా తిరగడం, రాయి సులభంగా నూరేలా మాలచడం. చివర్లో నీటితో కడిగి అరబెడతారు. వీరి జీవితం కష్టపడి సంపాదన చేసే జీవితం వర్షా కాలం తప్ప మిగితా కాలంలో ఈ పనులు చేస్తారు. ఎందుకంటే వర్షం పడితే రాయి పని చేయడం కష్టం గ్రామాలకు తిరుగుతూ అమ్మకం చేస్తారు. కొందరికి ఆర్డర్ ఇస్తే పని చేస్తారు. మరికొందరు బజార్లలో విక్రయిస్తారు. ఆధునిక కాలంలో పోటి పడలేక అవస్థలు పడుతున్నారు. నేటి కా లంలో మిక్సీలు, గ్రైండర్లు రావడంతో డిమాండ్ తగ్గింది. రాయి తవ్వడం, కోయడం చాలా శారీరక శ్రమ. రాయి దుమ్ము వల్ల ఊపిరి సంబంధిత సమస్యలు రావచ్చు..ఆదాయం తక్కువగా ఉండడం వలన చాలా మంది ఇతర వృత్తులు చేసుకుంటున్నారు. పాతకాలం వంట సంస్కృతికి రోళ్లు ఒక చిహ్నం. నేటికీ కొంత మంది రోళ్లలో నూరిన పదార్థాల రుచి ప్రత్యేకమని నమ్ముతారు. కొన్ని గిరిజన, గ్రామీణ ప్రాంతంలో ఈ వృత్తి ఇంకా కొనసాగుతుంది. ఈ వృత్తి చేసిన వారు అధికంగా పేదవారు,నిరీక్ష్య రాసులు, వుంటారు. వీరి పిల్లల చదువుకుడా చాలా తక్కువ. ఇలాంటి చేతి వృతుల జాతి కనుమరుగు కాకుండా ప్రభుత్వం ఆదుకోవాలి.

## సాలూర ఎత్తిపోతల నూతన కమిటీ ఎంపిక

**సూర్య బోధన్ రూరల్:**



సాలురా ఎత్తిపోతల పథకం చైర్మన్ గా సాలూర మండల కేంద్రానికి చెందిన శివకాంత్ ఎంపిక య్యారు. ఆదివారం మండల కేంద్రంలోని మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో సమావేశం ఏర్పాటు చేసి రైతులు,గ్రామ పెద్దల సమక్షంలో కమిటీని ఎన్నుకున్నారు. 6 నెలల నుంచి ఎత్తిపోతల పథకానికి కమిటీ లేకపోవడంతో రెత్తిపోతల పథకం ఆవరణలో పలు ఘటనలు చోటు చేసుకున్న విషయం అందరికీ తెలిసిందే. వైస్ చైర్మన్ గా ఇల్తెపు సాయన్న,సెక్రెటరీగా డిస్కో సాయిలు,కోశాధికారి మామిడి శ్రీను,సభ్యులుగా గంగారం, శ్రీకాంత్, భూమయ్య,ఖదీర్, లక్ష్మణ్, మల్లెపూల లక్ష్మణ్,నగేష్,లక్ష్మణ్ లు ఎంపికయ్యారు.రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ ఎత్తిపోతల ద్వారా సాగునీరు అందించడానికి కృషి చేస్తామని అధ్యక్షులు పేర్కొన్నారు.ఎత్తిపోతల ద్వారా సాగునీటిని అందించ డానికి ప్రతి రైతు సహకరించవలసిందిగా కోరారు.ఈ సమావేశంలో గ్రామ పెద్దలు,రైతులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దేవి విహార్ ఫేజ్-2 నూతన కార్యవర్గం ఏకగ్రీవం

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి పట్టణ పరిధిలోని దేవుని పల్లి ఫేస్ టు నూతన కార్యవ ర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యవర్గ నూతన అధ్యక్షుడిగా మంచాల రాజేశ్వర్ యాదవ్ గౌరవ అధ్యక్షుడిగా వడ్ల భీమయ్య ఉపాధ్యక్షుడిగా ఆశయ్య గారి దుర్గయ్య ప్రధాన కార్యదర్శిగా డుల్లు ప్రదీప్ కోశాధికారిగా బల్ల మహేష్ సంయుక్త కార్యదర్శిగా వడ్ల బసవయ్యలు ఏక గ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి అంబీర్ మనోహర్రావు ఒక ప్రకట నలో తెలిపారు. ఎన్నికైన సభ్యు లు డివిఆర్ కాలనీ అభివృద్ధికి పాటుపడ తారని ఎటువంటి సమస్యలైన వారి దృష్టికి తీసుకు వస్తే వెంటనే సంబం ధిత అధికారులకు సంప్రదించి కౌన్సి లర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే కృషి చేస్తామని వారు తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మదన్ మోహన్

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని రాంపల్లి గ్రామ కాంగ్రెస్ కార్యకర్త మదన్మోహన్ రావు వీరాభిమాని అనిల్ వివాహ వేడుకలు ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. గ్రామంలో ఆదివారం జరిగిన కార్యకర్త వివాహ వేడుకలో పాల్గొన్నారు.వీరి వెంట దిశ కమిటీ మెంబర్ దేశ్ముఖ రాజ్,కాంగ్రెస్ నాయకులు తుమ్మలపల్లి శ్రీనివాస్ రెడ్డి, గోకుల్ సాయిరాం యాదవ్,లక్ష్మీనారాయణ,హర్షద్,ఖాసిమ్,తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## కుల సంఘాలకు ఆదర్శంగా నిలుస్తున్న గాండ్ల సంఘం

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



సిర్నాపల్లి గడి గాండ్ల పట్టణ సంఘం ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఇందూర్ పట్టణ గాండ్ల సంఘం రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచేవిదంగా ఐక్యమత్యంతో అంచలంచెలుగా ఎదుగుతుందని అభినందించారు. సంఘాల ద్వారా సామాజిక సమైక్యత పెంపొందుతుందని,గాండ్ల సంఘం తన సేవా కార్యక్రమాల ద్వారా మంచి మార్గదర్శిగా నిలవాలని ఆశిస్తున్నామన్నారు.గాండ్ల సంఘం అభివృద్ధికి మరియు నూతన కమిటీకి నా పూర్తి మద్దతు ఉంటుంది" అని పేర్కొన్నారు.అనంతరం నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గాన్ని తన చేతుల మీదుగా ప్రమాణస్వీకారం చేపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు నాగరాజు , బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి , కాంగ్రెస్ నాయకులు, నరాల రత్నాకర్ , రాంభూపాల్ , గాండ్ల సంఘం కార్యవర్గం ఉపాధ్యక్షులు ఆసోల్ల రాజేంద్ర, గోపి, సెక్రటరీ కాసర్ల మోహన్, జాయింట్ సెక్రెటరీ సాయన్న, క్యాషియర్ హనుమండ్లు, గాండ్ల సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**సూర్య నిజాంసాగర్**



నూతన వధూవరులను జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు ఆదివారం అక్షింతలు వేసి ఆశీర్వదించారు. నిజాంసాగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలే మల్లికార్జున్ మేనకోడలి వివాహ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.హైదరాబాద్ కర్మాన్ ఘాట్లోని ఎస్ వై ఆర్ కన్వెన్షన్ హాల్ లో నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ మేనకోడలు పైలెట్ సంజన కౌశిక్ ల వివాహ వేడుకలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలే మల్లికార్జున్, పిట్లం ఏఎంసీ చైర్మన్ మనోజ్ కుమార్ లతోపాటు వధూవరుల తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

## మంత్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**సూర్య నిజాంసాగర్**



రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక ఎక్సైజ్, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు ఆయనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో మంత్రిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినట్లు ఆయన తెలిపారు. మంత్రి జూపల్లి కృష్ణారావు నిండు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**సూర్య మాక్లూర్**



మండల కేంద్రంలో,గంగారమండ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులు ఆదివారం లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం రేవంత్ రెడ్డికి,ఆర్మూర్ నియోజకవర్గ ఇంఛార్జి వినయ్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకటేశ్వర్ రావు,మాజీ జడ్పీటీసీ గోపాల్ నగేష్,మాజీ సర్పంచ్ రాజు,అలీం, స్వామి, సాయిలు,అనిల్,రవీందర్,అంజయ్య,జ్ఞానేశ్వర్, శంకర్,నవీన్, శివ, గంగాధర్,శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## మల్లారం గుట్టకు కల్దుర్కి భక్తుల పాదయాత్ర

**సూర్య బోధన్**



పవిత్ర శ్రావణమాసం సందర్భంగా బోధన్ మండలం కల్దుర్కి గ్రామం నుంచి మల్లారం గుట్ట వరకు భక్తులు ప్రతి సంవత్సరం లాగానే పాదయాత్ర నిర్వహించారు. అత్యంత భక్తిశ్రద్ధల తో ఉత్సాహంగా సాగిన ఈ యాత్రలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నా రు. రాజన్న ఎక్స్ రోడ్ వద్ద బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి పాదయాత్రలో పాల్గొన్న భక్తులకు అల్పాహారం అందించారు. కార్యక్రమంలో బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు మనోహర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నాయకుని కుమారుని వివాహానికి హాజరైన నాయకులు

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి జిల్లా గాంధారి మండలం చిన్న పోతంగల్ గ్రామానికి చెందిన కీర్తిశేషులు ప్రభాకర్ రావు కుమారుని వివాహానికి రాష్ట్ర ఆర్య క్షత్రియ సంఘం నాయకులు హాజరై ఆశీర్వదించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగిన వివాహానికి వెళ్లి వధూవరులను అక్షంతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్య క్షత్రియ నాయకులు మాజీ జెడ్పిటిసిలు తానాజీ రావు పడిగెల రాజేశ్వరరావు చిన్న మల్లారెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ ఆనంద్ రావు రాజంపేట మండల టిఆర్ఎస్ అధ్యక్షుడు బల్వంత్ రావు చందర్రావు భూమ్ రావు ఆరేపల్లి భూమ్ రావు వెంకట్రావు పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## రైతు బీమాకు దరఖాస్తుల ఆహ్వానం

### - మండల వ్యవసాయ అధికారి పద్మ

**సూర్య మాక్లూర్**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు బీమా పథకానికి ఆగస్టు 13 లోపు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారిని పద్మ సూచించారు.జూన్ 5 వరకు పట్టాలు చేసుకున్న వారు గ్రామాలలో ఏఈవో లను సంప్రదించాలన్నారు.దరఖాస్తు ఫారం,రైతు పట్టాదారు పాస్ బుక్,రైతు ఆధార్ కార్డు జిరాక్స్,నామిని ఆధార్ కార్డు ప్రతులతో దరఖాస్తు సమర్పించాలని ఆమె తెలిపారు.అదేవిధంగా 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు గల రైతులు మాత్రమే ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు.

## జాతీయ కుటుంబ ప్రయోజన పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

### -కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

**సూర్య ఇందూర్**



జిల్లాలో అర్హత కలిగిన కుటుంబాలు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు.అర్హత కలిగిన దరఖాస్తుదారులకు ఈ పథకం కింద రూ.20,000/- ఆర్థిక సహాయం అందజేయబడుతుందని ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాథమిక జీవనాధారాన్ని కోల్పోయిన కుటుంబాలకు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం (%చీఖీదీ%) వర్తిస్తుందని అన్నారు. ప్రాథమిక జీవనాధార వ్యక్తి మరణించినట్లయితే, అతని వయస్సు 18 ఏళ్లు పైబడి, 60 ఏళ్ల లోపు ఉండాలని సూచించారు. అర్హులైన వారు తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.అర్హత కలిగిన కుటుంబాలు ఈ పథకం ద్వారా ప్రయోజనం పొందేలా విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.